క్లుప్తంగా

డెంగీతో బాలుడు మృతి


హర్షంత్ (ఫైల్)

నెక్కొండ : డెంగీ బారిన పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని దీక్ష కుంట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాలుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వార జాసి భిక్షపతి–స్వరూపలకు ఇద్దరు పిల్లలు న్నారు. వారి కొడుకు హర్షంత్ 6వ తరగతి చదువుతున్నాడు. గత నెల 28న జ్వరం రావ డంతో తల్లిదండ్రులు వరంగల్‌లోని ఎంజీఎం లో చేర్చారు. ఎంజీఎంలో చికిత్స పొందుతుం డగా బాలుడి ఆరోగ్యం క్షీణించగా ఆదివారం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ వైద్య పరీక్షలు చేయగా డెంగీ నిర్ధారణ అయ్యింది. కాగా బాలుడు తొలుత మలేరియాకు గురై బ్రెయిన్‌కు సోకి ఫిట్స్ రావ డంతో ఆరోగ్యం విషమించింది. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. ఈ విష యమై స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రొహెలా తన్వీర్‌ను వివరణ కోరగా బాలుడు మృతి చెందినట్లు తెలిసిందని, మృతికి గల కారణాలపై విచారణ చేపడతామని తెలిపారు.

గుండెపోటుతో మాజీ ఎంపీపీ..



ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ, వ్యాపారవేత్త మండవ సత్యవర ప్రసాద్‌రావు(70) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీపీ వేముల పల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటనర్సయ్య, వేణుకృష్ణ, అశోక్, బాలునాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ అవకతవకలను ప్రశ్నించిన యువకుడు

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం లో సోమవారం జరిగిన గ్రామ సభలో గృహల క్ష్మి పథకంలో చోటు చేసుకుంటున్న అవకతవక లపై కల్లెపు గణేశ్ అనే యువకుడు ప్రశ్నిం చాడు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఎంపిక చేయాలని నిర్ణయించినా కేవ లం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులకే అం దాయని విమర్శించారు. సర్పంచ్, కార్యదర్శిని ఎంపిక వివరాల అందించాలని అడిగినా స్పం దన లేన్నారు. ఫిర్యాదు ఇచ్చినా తీసుకోలేదని గణేశ్ చెప్పారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



వర్ధన్నపేట : నిజామాబాద్‌లో పసుపు బోర్డు, ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రకటించిన క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి మండలంలోని కట్ర్యాలలో నాయకులు జడ సతీశ్, కుందూరు మహేందర్‌రెడ్డి, పజా వెంకటేశ్వర్లు సోమ వారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రధాని మోదీ దేశాన్ని ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధిలో ముందుకు తీసు కెళ్తున్నారని చెప్పారు. కేంద్రీయ గిరిజన యూనివర్సిటీకి రూ.900 కోట్లు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో నాయకులు పింగిళి రాజేందర్‌రెడ్డి, చిర్ర రాకేశ్, బండారి ప్రశాంత్ పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్ల పరిశీలన

రాయపర్తి : మండలంలోని పెర్కవేడులోని అం బేద్కర్ కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీటీసీ బండి అనూష రాజబాబు సోమవారం పరిశీలిం చారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కుల్ల వెంకన్న, నాయకులు నిమ్మల కుమార్, నిమ్మల మధు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన బండి మానస ఇటీవల పాముకు కాటుకు గురై మృతి చెందగా ఆమె భర్త బండి సురేశ్ అనారోగ్యంతో గతంలో మృతి చెందాడు. వారి పిల్లలు అనాథలుగా మారడంతో గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మి నారాయణ స్పందించి వారి కూతురు సుస్వర, కొడుకు అభిరామ్‌కు రూ.5 వేల సాయం అంద జేశారు. కార్యక్రమంలో మందపల్లి స్కూల్ హెచ్‌ఎం కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు పసుల శివన్నారాయణ, స్థానికులు దార రాజేందర్, రాంరాజ్ తదితరులు పాల్గొన్నారు.


నర్సంపేట రూరల్ : ఆస్పత్రిలో నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ గోపాల్, తదితరులు


నెక్కొండ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రాము


నర్సంపేట : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మహాత్ముడికి ఘన నివాళి

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించు కుని నర్సంపేట, నెక్కొండ, వర్ధన్నపేట, ఖానాపురం, దుగ్గొండి, రాయపర్తి, సంగెం, గీసుగొండ, నల్లబెల్లి, చెన్నారావుపేట మండ లాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆస్పత్రుల్లో బ్రెడ్లు పంపిణీ చేశారు.

–సాక్షి నెట్‌వర్క్


వర్ధన్నపేటలో..


గీసుగొండలో..


ఖానాపురంలో..


దుగ్గొండిలో..


చెనారావుపేటలో..


రాయపర్తిలో..


నల్లబెల్లిలో..


సంగెంలో..

హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం

గీసుకొండ : గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చాడ కొమురారెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీలు ఇచ్చిందటూ పర కాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చంద్రయ్యపల్లిలో ఇటీవల చేసిన ఆరోపణలను నిరసిస్తూ మండలం లోని కోనాయమాకులలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కొమురారెడ్డి, శ్రీనివాస్ మాట్లాడారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, దళితులకు మూడెకరాల భూమి, తదితర అనేక హామీలను బీఆర్‌ఎస్ ఎం దుకు అమలు చేయడం లేదో జవాబు చెప్పాల న్నారు. చంద్రయ్యపల్లి కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంగా మార్చి ప్రొటోకాల్‌లో లేని వారిని సైతం స్టేజీ ఎక్కించి స్థానిక మహిళా సర్పం చ్‌ను అవమానించారని మండిపడ్డారు. సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి, ప్రధాన కార్యదర్శి కూసం రమేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, బీసీ సెల్ అధ్య క్షుడు వజ్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బహుజన రాజ్యాధికారమే ధ్యేయం

నల్లబెల్లి : బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయ మని ఆ పార్టీ నర్సంపేట నియోజకర్గ ఇన్‌చార్జ్ గుం డాల మదన్‌కుమార్ తెలిపారు. ఆ పార్టీ ఆధ్వర్యం లో మండలంలోని రేలకుంట నుంచి గడపగడపకు ప్రజాఆశీర్వాద యాత్ర నందిగామ, లెంకాలపల్లి, నల్లబెల్లి గ్రామాల వరకు సోమవారం కొనసాగిం ది. ఈ సందర్భంగా నల్లబెల్లి బస్టాండ్‌లో మదన్‌కు మార్ మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లో తన ఎదుగుద లను జీర్ణించుకోని నాయకులు వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. ముదిరాజ్ కులస్తులకు బీఆర్‌ఎస్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతోనే రాజీనామా చేసి బీఎస్పీలో చేరి నర్సంపేట నియో జకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయబోతు న్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలను తనకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడాలి’

సంగెం : గత ఎన్నికల హామీలను నెరవేర్చని బీఆర్ ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని బీజేపీ నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు కోరారు. మండలంలోని తిమ్మాపూర్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివ రాలతో ముద్రించిన కరపత్రాలను సోమవారం ఇం టింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాళీప్రసా ద్‌రావు మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం, తదితర అనేక హామీలతో గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబంలో నలుగురికి పదవులు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పి బీజేపీని గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు రహ్మతుల్లా, బీజేవైఎం జిల్లా ఉపాధ్య క్షుడు చంద్రమౌళి, నాయకులు వీరయ్య, సతీశ్, ప్రభాకర్, రమణాచారి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ కాళీప్రసాద్‌రావు

‘గృహలక్ష్మి’ నిర్మాణ పనులు ప్రారంభం

పర్వతగిరి : మండలంలోని గోరుగుట్టతండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్గుతండాలో గృహలక్ష్మి లబ్ధిదారు బానోతు బుజ్జి–శంకర్ చేట్టిన ఇంటి నిర్మాణ పనులను గోరుగుట్టతండా ఇన్‌చార్జి భూక్య భాస్కర్, సర్పంచ్ బానోతు వెంకన్న సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ గోరుగు ట్టతండా గ్రామ కమిటీ అధ్యక్షుడు బానోతు దేవేం దర్‌నాయక్, ఎస్టీ సెల్ పర్వతగిరి మండల ప్రధాన కార్యదర్శి బానోతు రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు షురూ

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుం పురం గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పను లను సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహ కారంతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పను లు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల సదయ్య, నాయకులు సయ్యద్ బషీర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత రైతులకు ఇంటి స్థలం ఇవ్వాలి

సంగెం : కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన నిర్వాసిత రైతులకు హామీ మేరకు వంద గజాల చొప్పున ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలని అఖిల భారత ఫెడరేషన్ మండల అధ్య క్షుడు గోనే రాంచందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో టెక్స్‌టైట్ పార్కు భూనిర్వాసిత రైతుల తో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రైతులకు ఎకరాకు వంద గజాల స్థలానికి సంబంధించిన పట్టాలు కలె క్టర్ అందించినా భూమి అప్పగించలేదని తెలిపారు. నిర్వాసిత రైతులకు ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇస్తామని చెప్పి ఎమ్మెల్యే భూములు తీసుకు న్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇంటి స్థలం, ఉద్యోగం ఇచ్చి రైతులను ఆదుకోకుండా ఆందోళన లు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో రౌతు శ్రీనివాస్, ఎనబోతుల సాంబయ్య, ఎం.అశోక్, ఎస్.వీరస్వామి, సమక్క, సునీత తదితరులు పాల్గొ న్నారు.


స్థలం పట్టాలు చూపుతున్న నిర్వాసిత రైతులు

జవాన్‌కు ఘన స్వాగతం



చెన్నారావుపేట : సైనికుడిగా దేశ సేవ చేసి ఉద్యోగ విరమణ పొందిన జవాన్‌కు మిత్రులు, తల్లి దండ్రులు మండల కేంద్రంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రానికి చెందిన మంగ శ్రీనివాస్–అనసూర్య దంపతుల కొడుకు రాజు 17 ఏళ్లు ఆర్మీలో జవాన్‌గా సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందాడు. ఈ క్రమంలో స్వగ్రామమైన చెన్నారావుపేటలో బాల్యమిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో సిద్ద జనార్దన్, బండి ఉపేందర్, ఆరె మల్లిఖార్జున్, రంజిత్, ప్రేమ్‌చంద్, తదితరులు పాల్గొన్నారు.

‘ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం’

రాయపర్తి : రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు చెప్పారు. మండలంలోని ఎర్రకుంటతండా, తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్త లను చైతన్యవంతం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సిం హానాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబం ధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ బీకోజీ, తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న గోపాల్‌రావు

అభివృద్ధి పనులు ప్రారంభం

దుగ్గొండి : మండల సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీగా నిధులు కేటాయించడం తో పనులు సాగుతున్నాయని ఎంపీపీ కాట్ల కోమల తెలిపారు. ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిన క్రమంలో మండలంలోని గిర్నిబావి జీపీ భవన నిర్మాణం పనులను ఆమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూస సమత రాజు, ఉపసర్పంచ్ బుడిగెం డ సతీశ్, మందపల్లి, రాజ్యతండా గ్రామాల సర్పం చులు మహేందర్, రవీందర్‌నాయక్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, కంచకుంట్ల శ్రీనివాసరెడ్డి, ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కోమల

ట్రై సైకిల్ అందజేత



చెన్నారావుపేట : సీఎం కేసీఆర్ అందించిన ట్రై సైకిల్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదే శాలతో మండల కేంద్రానికి చెందిన తడుగ అనిల్‌కు బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమం లో జిల్లా రైతు కోఆర్డినేటర్ తూటి శ్రీనివాస్, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎంపీ టీసీ శ్రీను, ఉపసర్పంచ్ మాధవి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని పెర్కవేడులో ఐత ఐలయ్య ఇటీవల మృతి చెంద గా బాధిత కుటుంబాన్ని అంబేడ్కర్ సంఘం నాయకులు సోమవారం పరామ ర్శించారు. అనంతరం రూ.3 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గారె కిరణ్, రమేశ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిప్రదాత

● నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


నల్లబెల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబే డ్కర్ స్ఫూర్తిప్రదాత అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేడపల్లిలో ప్రజల భాగస్వామ్యంతో అంబేడ్కర్ యువజన సం ఘం ఆధ్వర్యంలో నిర్మించిన డాక్టర్ బీఆర్.అంబే డ్కర్ కమ్యూనిటీ హాల్, మహాత్మా జ్యోతిబా పూలే గ్రంథాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ, అభివృద్ధి పనుల కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇన్‌చార్జ్ కవిత గ్రంథాలయానికి పుస్తకాలు బహూక రించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, సర్పంచ్‌లు తిరుపతి, చింతపట్ల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోలకు ఫోజులివ్వడమే వారి పని

ఏనాడు రైతుల సమస్యలను పట్టించుకోని నాయకు లు ఫొటోలకు ఫోజులివ్వడమే పనిగా సోషల్ మీడియా గ్రూపుల్లో పోస్టులు పెడుతున్నారని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీల నాయకులపై మండిపడ్డారు. మండలంలోని రాంపూర్ రైతు వేదిక లో మేడపల్లి, రాంపూర్, కన్నారావుపేట, నాగరాజు పల్లి, రుద్రగూడెం, గోవిందాపూర్ గ్రామాల్లో ఇటీ వల పంటలు నష్టపోయిన రైతులకు ఏడీఏ శ్రీనివాస్‌రావుతో కలిసి పంట నష్టపరిహారం చెక్కు లను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. అనం తరం ఇటీవల ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు తీసుకున్న రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేశ్‌ను అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి మోహన్‌రావు, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్, ఏఓ పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితోనే బీఆర్‌ఎస్‌లో చేరికలు

నెక్కొండ : తొమ్మిదేళ్లల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసే ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు పెరిగాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటాపురంలో అనం తరం గ్రామానికి చెందిన ఒర్రె అజయ్, కన్నె బోయిన రాజు, రాళ్లబండి మురళి, ఎడ సాం బరాజు, అబ్బురబోయిన శరత్, కావటి రాకేస్, చిం తల కుమార్, జాటోతు వెంకన్న బీఆర్‌ఎస్‌లో సోమ వారం చేరగా వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్య క్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్య క్షుడు కొమ్ము రమేశ్, సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ అపర్ణ రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 59 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామ స్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత సామాజిక బాధ్యత

వర్ధన్నపేట : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడా న్ని సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, కమిషనర్ జోనా తెలిపారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం మానవహారం నిర్మించారు. అనంతరం పిరంగిగడ్డ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను శుభ్రంగా ఉం చుకోవడం, తదితర అంశాలపై ప్రజలకు వివరిం చారు. అనంతరం శానిటేషన్ విభాగంలో పని చేసే వారికి ప్రశంసాపత్రాలు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎలేంద ర్‌రెడ్డి, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి, భూక్యా సరిత, ఎంట మౌనిక, ఏడీఎంసీ వహీదా, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని చౌరస్తా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం జీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ సర్పంచ్ చిం తపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించాలని, కాటన్ సంచులను వాడాలని సూచించారు. అనంతరం ఏఎస్‌ఎం సామ్రాజం మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార్, వార్డు సభ్యులు బాబు, రేణుక, తదితరులు పాల్గొన్నారు.


వర్ధన్నపేట : ర్యాలీలో చైర్‌పర్సన్, తదితరులు

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

నర్సంపేట రూరల్ : మీడియా రక్షణ చట్టాన్ని అమ లు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకుడు కోదాటి గోపాలకృష్ణ కోరారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర సన తెలిపారు. పలు డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భం గా గోపాలకృష్ణ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు, హెల్త్‌కార్డులు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాలంచ సత్యనారాయణ, అమర్, శ్రీనివాస్, కిరణ్, పెండెం శివానంద్, కామిశెట్టి రాజు, మధు, రమేశ్, హరిప్రసాద్, జగదీశ్, వికాస్, కుమార్, ప్రదీప్, వెంకట్రాం నర్సయ్య పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

రాయపర్తి : మండలంలోని కొండాపురం, కొలన్‌పల్లి, మైలారం గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో పాలకుర్తి నాయకురాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు మండల అధ్యక్షుడు సరికొండ కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, నాయకులు మాచర్ల ప్రభాకర్, కృష్ణమాచార్యులు, రాధారపు రాజు, గాదె రమేశ్, రామగిరి వెంకటాచారి, ఎనగందుల భరత్ తదితరులు పాల్గొన్నారు.


కొండాపురంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నీటి నిల్వలతో విషజ్వరాలు



ఖానాపురం : నీటి నిల్వలతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని కొత్తూరు సర్పంచ్ భూస రమ అశోక్‌యాదవ్ తెలిపారు. ఆ గ్రామంలోని జనావాసాల్లో పంచాయతీ ఆధ్వర్యం లో దోమల మందు పిచికారీ చేయించారు. అనం తరం సర్పంచ్ మాట్లాడారు. ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని చెప్పారు. నీటి నిల్వల ప్రాంతాల సమాచారాన్ని పంచాయతీ సిబ్బందికి అందిస్తే బ్లీచింగ్ పౌడర్ చల్లుతారని తెలిపారు.

మండలానికి చేరిన బతుకమ్మ చీరలు



సంగెం : మండలానికి బతుకమ్మ చీరలు సోమ వారం చేరుకున్నాయి. వాటిని గ్రామాలకు ఏపీఎం కిషన్ పంపిణీ చేశారు. మండలంలో 18 ఏళ్లకు పైగా వయస్సులైన మహిళలు 18,767 మంది ఉండగా 16,890 చీరలు వచ్చాయని ఏపీఎం చెప్పారు. మిగితా చీరలు త్వరలో వస్తాయని చెప్పారు.